ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 13.07.2026 సమయం.07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశవ్యాప్తంగా 53 లక్షల మందికి ప్రయోజనం కలిగే 668 కోట్ల రూపాయాల విలువ చేసే esic ప్రాజెక్టులను కేంద్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ మన్ సుఖ్ మండవ్య రేపు ప్రారంభిస్తారు.
2. కేంద్ర వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ ఈ రోజు నుంచి స్పెయిన్, బెల్జియం, ఫిన్లాండ్ లో ఉన్నత స్థాయి వాణిజ్య ప్రతినిధి బృందంతో కలిసి పర్యటిస్తారు.
3. అమెరికా, ఇరాన్ పై తాజాగా మరోసారి సైనిక దాడులు నిర్వహించింది.
4. ఇటలీకి చెందిన Jannik Sinner వింబుల్డన్ టెన్నిస్ పురుషుల సింగిల్స్ టైటిల్ గెలుచుకున్నారు.

--------------------------

**MANDAVIYA- ESI PROJECTS**

కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ రేపు దేశవ్యాప్తంగా సుమారు 668 కోట్ల రూపాయల విలువైన ఏడు ఉద్యోగుల రాష్ట్ర భీమా ఆరోగ్య సంరక్షణ ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. ఈ ప్రాజెక్టులలో తెలంగాణలోని సనత్‌నగర్‌ఈఎస్ఐసీ ఆసుపత్రిలో నూతన అవుట్‌పేషెంట్ డిపార్ట్‌మెంట్ బ్లాక్; అస్సాంలోని బెల్టోలాలో అప్‌గ్రేడ్ చేసిన 200 పడకల ఈఎస్ఐసీ ఆసుపత్రి; తమిళనాడులోని శ్రీపెరుంబుదూర్‌లో 100 పడకల ఈఎస్ఐసీ ఆసుపత్రి; ఆంధ్రప్రదేశ్‌లోని రాజమహేంద్రవరంలో ఈఎస్ఐఎస్ ఆసుపత్రి; గుజరాత్‌లోని సురేంద్రనగర్‌లో ఈఎస్ఐ డిస్పెన్సరీ, బ్రాంచ్ ఆఫీస్; రాజస్థాన్‌లోని కోట ఉద్యోగ్ నగర్‌లో ఈఎస్ఐ డిస్పెన్సరీ, బ్రాంచ్ ఆఫీస్‌తో పాటు భవానీ మండిలోని ఈఎస్ఐ డిస్పెన్సరీలు ఉన్నాయి. సనత్‌నగర్‌లోని ఈఎస్ఐసీ ఆసుపత్రిలో నూతన ఓపీడీ బ్లాక్‌ను ప్రారంభించేందుకు

డాక్టర్ మాండవీయ స్వయంగా అక్కడికి విచ్చేస్తారని, మిగిలిన ఆరు ప్రాజెక్టులను వర్చువల్ పద్ధతిలో ప్రారంభిస్తారని కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు దేశవ్యాప్తంగా సుమారు 53 లక్షల మంది లబ్ధిదారుల వైద్య అవసరాలను తీరుస్తాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ సందర్భంగా సనత్‌నగర్ ఈఎస్ఐసీ ఆసుపత్రి ఓపీడీ బ్లాక్ నిర్మాణానికి సహకరించిన నిర్మాణ కార్మికులను దేశ నిర్మాణంలో వారి పాత్రను గుర్తిస్తూ డాక్టర్ మాండవీయ సత్కరించనున్నారు. అలాగే కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వ నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ ఈఎస్ఐ లబ్ధిదారులకు నగదు ప్రయోజనాలను కూడా ఆయన పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభ కరంద్లాజే కూడా పాల్గొననున్నారు.

**NSD**

--------------------------------

**GOYAL-VISIT**

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ నేటి నుంచి ఈ నెల 17వ తేదీ వరకు స్పెయిన్, బెల్జియం, ఫిన్లాండ్ దేశాలలో పర్యటించే ఉన్నత స్థాయి భారతీయ వ్యాపార ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించనున్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, ఆవిష్కరణలు స్థిరత్వంపై దృష్టి సారించి యూరప్‌తో భారతదేశ ఆర్థిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడమే ఈ పర్యటన యొక్క ముఖ్య ఉద్దేశమని వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలిపింది. తన పర్యటనలో మొదటి భాగంగా గోయల్ ఈరోజు స్పెయిన్‌లో పర్యటించనున్నారు. అక్కడ ఆయన స్పెయిన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, సీఈఓఈ, ఐసీఈఎక్స్ స్పెయిన్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్‌లతో కలిసి జరిగే ఒక బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశం ఆటోమోటివ్, పునరుత్పాదక ఇంధనం, రైల్వేలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్లు, ఫుడ్ ప్రాసెసింగ్ పర్యాటక రంగాలలో ఉన్న అవకాశాలను అన్వేషించడానికి స్పానిష్ భారతీయ పరిశ్రమల ప్రముఖులను ఒకచోటకు చేర్చుతుంది. ఆ తర్వాత మంత్రి ఈ నెల 14, 15 తేదీల్లో బెల్జియంలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఇండియా-ఈయూ బిజినెస్ రౌండ్‌టేబుల్ ట్రేడ్ అండ్ టెక్నాలజీ కౌన్సిల్ ప్లీనరీలో

కూడా ఆయన పాల్గొంటారు. ఈ సమావేశాలలో విదేశీ పెట్టుబడులు, వాణిజ్య సదుపాయాలు, స్థిరమైన సాంకేతికతలు స్థితిస్థాపక సరఫరా గొలుసులపై ప్రధానంగా చర్చలు జరుగుతాయి. అనంతరం పీయూష్ గోయల్ ఈ నెల 16, 17 తేదీల్లో ఫిన్లాండ్‌లో పర్యటించనున్నారు. అక్కడ ఆయన ఇండియా-ఫిన్లాండ్ బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశానికి హాజరవుతారు. టెలికమ్యూనికేషన్స్, అధునాతన ఉత్పాదకత, స్వచ్ఛమైన ఇంధనం, మొబిలిటీ ఆవిష్కరణల రంగాలలో పరస్పర సహకారాన్ని పెంపొందించుకోవడానికి నోకియా, కోనే, కెంప్పి గ్రూప్ వీటీటీ రీసెర్చ్ సెంటర్‌లతో సహా ప్రముఖ ఫిన్నిష్ కంపెనీలను, పరిశోధనా సంస్థలను మంత్రి సందర్శించనున్నారు.

**NSD**

**--------------------------------**

**CHHAATTISGARH-MONSOON SESSION**

ఛత్తీస్‌గఢ్ శాసనసభ వర్షాకాల సమావేశాలు ఈ రోజు నుండి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాలు జూలై 17వ తేదీ వరకు కొనసాగుతాయి. ఈ సెషన్‌లో మొత్తం ఐదు విడతలుగా సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల కాలంలో ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన కార్యకలాపాలు నిర్వహించబడతాయి రాష్ట్ర ప్రభుత్వం దాదాపు ఎనిమిది సవరణ బిల్లులను కూడా ప్రవేశపెట్టనుంది.

**NSD**

**--------------------------------**

**JITENDRA – CONFERENCE**

పరిపాలనా సంస్కరణలు ప్రజా ఫిర్యాదుల విభాగం, మేఘాలయ ప్రభుత్వంతో కలిసి రేపు షిల్లాంగ్‌లో "నెక్స్ట్‌జెన్ అడ్మినిస్ట్రేటివ్ & ఇ-గవ్ రిఫార్మ్స్" అనే ఇతివృత్తంతో రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహిస్తోంది. ఈ జాతీయ సదస్సు ప్రారంభ సమావేశంలో కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా ప్రసంగించనున్నారు. ప్రభుత్వ పరిపాలన డిజిటల్ గవర్నెన్స్ యొక్క భవిష్యత్తుపై చర్చించడానికి ఈ సదస్సు దేశవ్యాప్తంగా ఉన్న విధాన నిర్ణేతలు, నిర్వాహకులు, సాంకేతిక నిపుణులు పాలనా రంగ నిపుణులను ఒకచోటకు చేర్చుతుంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సీనియర్ అధికారులు, జిల్లా కలెక్టర్లు, విధాన నిర్ణేతలు, రంగ నిపుణులు, విద్యా సంస్థల ప్రతినిధులు ప్రభుత్వ పరిపాలన రంగంలో పనిచేస్తున్న వారితో సహా 300 మందికి పైగా ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొంటారని భావిస్తున్నారు. ఈ రెండు రోజుల సదస్సులో ప్రధానమంత్రి అవార్డు పొందిన కార్యక్రమాలు (2023 & 2024), నేషనల్ అవార్డ్స్ ఫర్ ఇ-గవర్నెన్స్ సాధించిన ప్రాజెక్టులు, మేఘాలయ ప్రభుత్వ ఉత్తమ పద్ధతులపై ప్రజెంటేషన్లు ఉంటాయి.

**NSD**

-------------------------------

**ISRO**

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ గగన్‌యాన్ క్రూ మోడ్యూల్ వ్యవస్థలకు సంబంధించిన మూడు ప్రధాన పరీక్షలను విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపింది. ఇందులో మొదటి పరీక్ష, సముద్రంలో ల్యాండ్ అయిన తర్వాత క్రూ మోడ్యూల్ నిటారుగా ఉండేలా చూసుకోవడానికి ఉద్దేశించినది; అంతరిక్ష యాత్రికుల భద్రతకు ఇది అత్యంత ముఖ్యమైన అవసరాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. రెండవ పరీక్షలో, వ్యోమగాములు నివసించే క్రూ మోడ్యూల్‌కు దానికి విద్యుత్, చోదక శక్తిని (ప్రొపల్షన్) అందించే సర్వీస్ మోడ్యూల్‌కు మధ్య అనుసంధానంగా పనిచేసే అంబిలికల్ మెకానిజం యొక్క విభజనను పరిశీలించారు. ఇక మూడవ పరీక్ష, అపెక్స్ కవర్ వేరుపడే సమయంలో క్రూ మోడ్యూల్ యొక్క నిర్మాణ సమగ్రతను ధృవీకరించింది. ఈ అపెక్స్ కవర్ అంతరిక్ష ప్రయోగ సమయంలో పారాచూట్లను వాటికి సంబంధించిన ఉపవ్యవస్థలను రక్షిస్తుంది.

**NSD**

-------------------------------

**PM - MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 26వ తేదీన ఆకాశవాణి ద్వారా ప్రసారమయ్యే 'మన్ కీ బాత్' కార్యక్రమంలో దేశ విదేశాలలోని ప్రజలతో తన ఆలోచనలను పంచుకోనున్నారు. నెలవారీగా సాగే ఈ రేడియో కార్యక్రమంలో ఇది 136వ ఎపిసోడ్. ప్రజలు ఈ కార్యక్రమం కోసం

తమ ఆలోచనలను, సూచనలను టోల్-ఫ్రీ నంబర్ 1800-11-7800 ద్వారా తెలియజేయవచ్చు. అలాగే నరేంద్ర మోదీ యాప్ లేదా మైగవ్ (MyGov) ఓపెన్ ఫోరమ్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా తమ అభిప్రాయాలను పంచుకోవచ్చు. పౌరులు 1922 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి, ఎస్ఎంఎస్ ద్వారా వచ్చే లింక్‌ను అనుసరించడం ద్వారా నేరుగా ప్రధానమంత్రికి తమ సూచనలను అందించవచ్చు. రాబోయే ఈ ఎపిసోడ్ కోసం సూచనలు ఈ నెల 24వ తేదీ వరకు స్వీకరించబడతాయి.

**NSD**

--------------------------------

**US - IRAN ATTACKS**

ఇరాన్‌పై అమెరికా సరికొత్తగా మరో విడత సైనిక దాడులను ప్రారంభించింది. హార్ముజ్ జలసంధి గుండా ప్రయాణించే పౌర నావికులు  వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకునే టెహ్రాన్ సామర్థ్యాన్ని మరింత బలహీనపరచడమే ఈ ఆపరేషన్ యొక్క ఉద్దేశమని యూఎస్ సెంట్రల్ కమాండ్ తెలిపింది. ఇరాన్ దళాలను జవాబుదారీగా చేయడానికి కమాండర్ ఇన్ చీఫ్ ఆదేశాల మేరకు ఈ దాడులు నిర్వహించినట్లు సెంట్‌కామ్ 'ఎక్స్' వేదికగా పేర్కొంది. గల్ఫ్ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న తరుణంలో ఈ తాజా దాడులు చోటుచేసుకున్నాయి. ఇరాన్ ప్రెస్ టీవీ కథనం ప్రకారం, అమెరికా దాడుల అనంతరం దక్షిణ ఇరాన్ నగరాలైన జాస్క్, బందర్ అబ్బాస్  సిరిక్‌లలో మూడు పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. ఇరాన్  అమెరికా మధ్య మళ్లీ మొదలైన సైనిక ఘర్షణలపై ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరెస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు, ఇది తీవ్రమైన ప్రాంతీయ  ప్రపంచ పరిణామాలకు దారితీస్తుందని హెచ్చరించారు.

**NSD**

--------------------------------

**IMD WEATHER**

రాబోయే రెండు నుండి మూడు రోజుల్లో ఈశాన్య భారతదేశం, పశ్చిమ బెంగాల్  బీహార్‌లలో అక్కడక్కడా భారీ నుండి చాలా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, అలాగే తూర్పు ఉత్తరప్రదేశ్‌లో రాబోయే నాలుగు నుండి ఐదు రోజుల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే

అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తర కర్ణాటక అంతర్గత ప్రాంతాలు, దక్షిణ కర్ణాటక అంతర్గత ప్రాంతాలు, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ తెలంగాణలలో జూలై 18వ తేదీ వరకు అక్కడక్కడా స్వల్పంగా లేదా చెదరుమొదరుగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.

**NSD**

--------------------------------

**WIMBLEDON**

వింబుల్డన్ టెన్నిస్‌లో, టాప్ సీడ్ ఇటలీకి చెందిన జాన్నిక్ సిన్నర్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను నిలబెట్టుకున్నారు. నిన్న రాత్రి ఆల్ ఇంగ్లాండ్ క్లబ్‌లో జరిగిన ఫైనల్‌లో ఆయన రెండో సీడ్ జర్మనీ ఆటగాడు అలెగ్జాండర్ జ్వెరెవ్‌ను 6-7(7), 7-6(2), 6-3, 6-4 తేడాతో ఓడించారు. సిన్నర్‌కు ఇది వరుసగా రెండో వింబుల్డన్ పురుషుల సింగిల్స్ టైటిల్ కాగా, మొత్తంగా ఐదో గ్రాండ్‌స్లామ్ విజయం. వింబుల్డన్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను విజయవంతంగా కాపాడుకున్న 10వ ఆటగాడిగా సిన్నర్ నిలిచారు.

**NSD**

--------------------------------

**LORDS WOMEN'S CRICKET TEST**

లార్డ్స్ మైదానంలో టెస్టు సెంచరీ సాధించిన తొలి మహిళగా వికెట్ కీపర్-బ్యాటర్ యాస్తికా భాటియా చరిత్ర సృష్టించగా, ఆ తర్వాత లార్డ్స్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరుగుతున్న చారిత్రాత్మక ఏకైక మహిళల టెస్టు మ్యాచ్‌పై భారత బౌలర్లు తమ పట్టును మరింత బిగించారు. అంతకుముందు రోజు ఆట ముగిసే సమయానికి 269 పరుగుల మొత్తం ఆధిక్యంతో ఉన్న భారత్, మూడో రోజు టీ విరామ సమయానికి తమ రెండో ఇన్నింగ్స్‌ను 341/7 వద్ద డిక్లేర్ చేసింది. దీనితో ఇంగ్లాండ్ ముందు 457 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది.

**NSD**

--------------------------------

**GOYAL-VISIT**

Union Commerce and Industry Minister Piyush Goyal will lead a high-level Indian business delegation to Spain, Belgium and Finland from today till the 17th of this month. The Ministry of Commerce and Industry said that the visit aims to strengthen India's economic partnerships with Europe with a focus on trade, investment, technology, innovation and sustainability.

In the first leg of his tour, Mr Goyal will visit Spain today where he will participate in a Business Roundtable with the Chamber of Commerce of Spain, CEOE and ICEX Spain Trade and Investment. The session will bring together Spanish and Indian industry leaders to explore opportunities in automotive, renewable energy, railways, artificial intelligence, semiconductors, food processing, and tourism. The Minister will then visit Belgium on the 14th and 15th of this month. He will hold meetings with the leadership of Thales Group and Silox Group. The programme includes participation in the India-EU Business Roundtable and the Trade and Technology Council Plenary, where discussions will centre on foreign investment, trade facilitation, sustainable technologies and resilient supply chains. Thereafter, Mr Goyal will visit Finland on the 16th and 17th of this month. He will attend the India-Finland Business Roundtable. The Minister will visit leading Finnish companies and research institutions, including Nokia, Kone, Kemppi Group and VTT Research Centre, to explore collaboration in telecommunications, advanced manufacturing, clean energy, mobility and innovation.

**CHHAATTISGARH-MONSOON SESSION** The Monsoon Session of the Chhattisgarh Legislative Assembly begins today. The session will continue till the 17th of July. A total of five sittings will be held during the session. During the session, financial business will be transacted, and the State Government will also introduce around eight amendment Bills.

**JITENDRA – CONFERENCE** Department of Administrative Reforms and Public Grievances, DARPG in collaboration with the Government of Meghalaya, is organizing a two-day National Conference on the theme "NextGen Administrative & e-Gov Reforms" in Shillong tomorrow. Union Minister Dr. Jitendra Singh and Meghalaya Chief Minister, Conrad Sangma will address the inaugural session of the National Conference. The conference will bring together policymakers, administrators, technologists

and governance practitioners from across the country to deliberate on the future of public administration and digital governance. More than 300 delegates, including senior officers from the Central and State Governments, District Collectors, policymakers, domain experts, representatives from academic institutions and practitioners in public administration, are expected to participate in the Conference.

The two-day conference will feature presentations on Prime Minister's Award-winning Initiatives (2023 & 2024), National Awards for e-Governance-winning projects, Best Practices from the Government of Meghalaya, and DARPG assisted State Collaborative Initiatives (SCI) from the North Eastern Region.

**PM - MANN KI BAAT** Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the Mann Ki Baat programme on Akashvani on 26th July. It will be the 136th episode of the monthly radio programme. People can submit their ideas and suggestions for the programme through the toll-free number 1800-11-7800. They can also share their input online via the Narendra Modi App or the MyGov Open Forum. The citizens can also give a missed call on 1922 and follow the link received in SMS to directly give their suggestions to the Prime Minister. Suggestions for the upcoming episode will be accepted until the 24th of this month.

**US - IRAN ATTACKS** The United States has launched a fresh round of military strikes against Iran. US Central Command said that the operation is intended to further degrade Tehran's ability to target civilian mariners and commercial vessels transiting the Strait of Hormuz. In a post on X, CENTCOM said, the strikes were carried out on the direction of the Commander in Chief to hold Iranian forces accountable. The latest strikes come amid heightened tensions in the Gulf region. According to Iran's Press TV, three explosions were heard in the southern Iranian cities of Jask, Bandar Abbas and Sirik following the US strikes. UN Secretary-General Antonio Guterres has expressed deep concern over the renewed military confrontations involving Iran and the United States, warning of severe regional and global consequences. He warned that a return to full-

scale hostilities would have catastrophic consequences for the people of the region, international peace and security, and the global economy.

**IMD WEATHER** India Meteorological Department (IMD) has forecast isolated heavy to very heavy rainfall over northeast India, West Bengal, and Bihar during next two to three days. Isolated to Scattered rainfall has been predicted over North Interior Karnataka, South Interior Karnataka, Tamil Nadu, Puducherry and Karaikal and Telangana till 18th of July.

**LORDS WOMEN'S CRICKET TEST**

Wicketkeeper-batter Yastika Bhatia became the first woman to score a Test century at Lord's before India's bowlers tightened their grip on the historic one-off Women's Test against England today. Resuming the penultimate day with an overall lead of 269, India declared their second innings at 341/7 at the stroke of tea, setting England an improbable target of 457 in four sessions.

**WIMBLEDON**

In Tennis, top seed Italy's Jannik Sinner retained his Wimbledon Men's Singles title, beating second seed Germany's Alexander Zverev 6-7(7), 7-6(2), 6-3, 6-4 in the final at the All England Club last night. This is Sinner's second consecutive Wimbledon men's singles title and his fifth Grand Slam crown. Sinner became the 10th player to successfully defend the Wimbledon Men’s Singles title.

In the Women's Doubles final, 10th-seeded Chinese-French pair of Guo Hanyu and Kristina Mladenovic defeated the 2nd seeded Canadian-Brazilian duo of Gabriela Dabrowski and Luisa Stefani 6-3, 7-5 to clinch the title at Centre Court, London last evening.

**MANDAVIYA- ESI PROJECTS:** Union Minister for Labour and Employment, Dr. Mansukh Mandaviya will inaugurate seven Employees' State Insurance (ESI) healthcare projects worth around 668 crore rupees across the country on Tuesday. These projects include the new Outpatient Department (OPD) Block at the ESIC Hospital in Sanathnagar, Telangana; the upgraded 200-bed ESIC Hospital at Beltola, Assam; the 100-bed ESIC

Hospital at Sriperumbudur, Tamil Nadu; the ESIS Hospital at Rajamahendravaram, Andhra Pradesh; the ESI Dispensary and Branch Office at Surendranagar, Gujarat; and the ESI Dispensary and Branch Office at Udyog Nagar, Kota, along with the ESI Dispensary at Bhawani Mandi in Rajasthan. The Ministry of Labour and Employment said, Dr. Mandaviya will be in Sanathnagar to inaugurate the new OPD Block at the ESIC Hospital, while the remaining six projects will be inaugurated virtually. The Ministry noted that these healthcare facilities will cater to the medical needs of around 53 lakh beneficiaries across the country. On the occasion, Dr. Mandaviya will also honour construction workers who contributed to the development of the OPD Block at the ESIC Hospital in Sanathnagar, recognising their role in nation-building. He will also disburse cash benefits to ESI beneficiaries, reaffirming the government's commitment to workers' welfare. Minister of State for Labour and Employment Shobha Karandlaje will also attend the event.

**ISRO**

Indian Space Research Organisation says, it has successfully carried out three major tests of the Gaganyaan crew module systems. The first test pertained to ensuring an upright position for the crew module after splashdown in the sea, considered one of the most important crew safety requirements.

The second test involved examining the separation of the umbilical mechanism that serves as a link between the crew module, where astronauts live, and the service module, which provides power and propulsion.

The third test validated the structural integrity of the crew module during the apex cover separation event. The apex cover protects the parachutes and associated subsystems during the mission.